**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 306 | ఆదివారం 8-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## దంపతుల గొడవ..

### నచ్చజెప్పబోయిన మహిళపై దాడి

**హైదరాబాద్, జూన్ 7:** భార్యాభర్తల మధ్య అప్పుడప్పుడు గొడవలు జరగడం కామన్. అవి సరదా గొడవలు అయితే పర్వాలేదు. కానీ చిలికి చిలికి గాలివానగా మారితేనే కష్టం. దంపతులు గొడవపడే సమయంలో ఎవ్వరూ తలదూర్చకపోవడమే ఉత్తమం. ఇద్దరు మాటామాటా అనుకోవడం.. ఆ తరువాత కలిసిపోవడం కామన్. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఘటన గురించి తెలిస్తే.. వామ్మో భార్య భర్తల మధ్య గొడవల్లో అస్సలు తలదూర్చొద్దు అని అనుకోకుండా ఉండలేరు. దంపతులు ఒకరిని ఒకరు దూషించుకుంటుంటే అయ్యో పాపం అని వెళ్లిన ఓ మహిళకు ఊహించని అనుభవం ఎదురైంది. విషయం తెలిసిన ప్రతీఒక్కరూ మంచికి పోతే చెడు ఎదురవ్వం అంటే ఇదేనేమో అంటూ వాపోతున్నారు. నగరంలోని మైలార్ దేవు పల్లి పోలీస్‌స్టేషన్ పరిధి మధుబన్ కాలనీలో దారుణం జరిగింది. కాలనీలో నివాసం ఉండే సలీం, అతన భార్య మధ్య ఓ విషయంలో ఘర్షణ చెలరేగింది. అది అంతకంతకూ పెరుగుతూ ఉంటడటంతో అక్కడే ఉన్న జుబేదా అనే మహిళ వారికి సర్దిచెప్పేందుకు వెళ్లింది.

## రాష్ట్ర ప్రభుత్వంలో కానరాని

# జవాబుదారి తనం

**- సహా చట్టానికి తూట్లు ... ప్రభుత్వ కార్యాలయాల్లో ఇవ్వని సమాచారం**

**- రాజ్యాంగ హక్కులను చట్టాలను కాలరాస్తున్న అధికారులు ,ప్రజా ప్రతినిధులు**

**తొవ్వ ,ప్రతినిధి జూన్ 07:**
ప్రజా ప్రభుత్వంలో ప్రజల్లో జవాబుదారి తనం పెంపొందించి, మెరుగైన పాలన అందిస్తారని గత ప్రభుత్వంలో కంటే మెరుగైన పాలనా కనబతుందని ఆశించిన అది కేవలం మాటలకే కానీ చేతలకు కానట్టుగానే కనిపిస్తుంది రాష్ట్ర ప్రభుత్వంలో సమాచార హక్కు చట్టం కానరావడం లేదు జవాబు దారి తనం పాలనా లో ప్రజల భాగస్వామ్యం పెంపొందించే ప్రక్రియకు మూలమైన సహచట్టం అధికారులు తూట్లు పొడుస్తున్న ప్రజా ప్రతినిధులు మాత్రం దానిపై ఎటువటిని చర్యలకు పూనుకోవడం లేదు ఇటీవల రాష్ట్ర ప్రధాన చీఫ్ కమిషనర్ తో సహా ఐదు గురు రాష్ట్ర కమిషనర్లుగా నూతనంగా నియమితులయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. అయినప్పటికీ పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స.హ చట్టం అమలు మచ్చు కు కూడా కాన రావడంలేదు. సింహభాగం ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్షన్ 4(1) బీ అంటే తెలియయడం లేదు . ఇదీ అధికారులు అవినీతి అలసత్వానికి నిదర్శనంగా మారింది. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు పారదర్శకమైన పాలన అందిస్తామని ప్రభుత్వ పెద్దలు,




సహ కమిషనర్లు బహిరంగంగా వెల్లడిస్తున్నా పలు ప్రభుత్వ శాఖల అధికారుల్లో చలనం రావడం లేదు. ఇప్పటికైనా సహ కమిషనర్లు స్పందించి ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో సహచట్టం




పక్కాగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలి. సమాచారహక్కు చట్టం 2005లో వచ్చింది. ఈ చట్టం కింద ప్రభుత్వ కార్యా లయం ఎదుట నోటును బోర్డులో వారి కార్యా లయంలో ఉద్యోగుల సమగ్ర వివరాలు, వారు అందిస్తున్న సేవలు తదితర 17 అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కానీ ఎక్కడా అలా వెల్లడించకుండా సహచట్టాన్ని గోప్యంగా ఉంచుతున్నారు. కొన్ని కార్యాలయాల్లో మాత్రం సహచట్టం అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మే షన్ ఆఫీసర్, అప్పీలేట్ అధికారి పేర్లతో మమ అనిపిస్తున్నారు. పలు కార్యాలయాల్లో బేఖాతర్ చేస్తున్నారు రాష్ట్రంలోని 31 జిల్లాలు హైదరాబాద్ మహానగరంలోని అన్ని కార్యాలయాల్లో ఈ వ్యవస్థ కొనసాగుతుంది ముఖ్యముగా రాష్ట్రానికి రెవిన్యూ ఆర్టీఏ రిజిస్టర్ శాఖ తెలంగాణ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఇతర ముఖ్య కార్యాయాల్లో కోట్ల రూపాయల విలువగల దస్త్రాలు ముఖ్య మైన కాగితాలను అప్పీలు చేసుకున్న ఇవ్వడం లో ప్రభుత్వ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు . కొత్తగా ఏర్పడిన జిల్లాలో ప్రభుత్వ విలువైన భూములకు సంబంధించిన సమాచారం అడిగిన ఇవ్వడం లేదు ప్రభుత్వ పెద్దలు వెంటనే దీనిపై స్పందించి సహచట్టం అమలుకోసం గట్టి ప్రయాతనమ్ చేయాలి..

## కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటల పొంతనలేని సమాధానం

### ఈటలపై తుమ్మల ఫైర్



**హైదరాబాద్:** బీజేపీ నేత, హైదరాబాద్-మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తప్పుబట్టారు. కాళేశ్వరం కమిషన్‌కు ఈటల అసత్యాల వాంగ్మూలం ఇచ్చారని మంత్రి తుమ్మల ఆగ్రహించారు. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరానికి శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ అదని తుమ్మల క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకులగూడెం పనుల కోసం సబ్ కమిటీ వేశారని బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని.. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ ఆమోదం తెలిపిందనడం అబద్ధమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు. 'కాళేశ్వరం ఎప్పుడూ కేబినెట్ ముందుకు రాలేదు. పరిపాలన అనుమతులతోనే కాళేశ్వరం అమలులోకి వచ్చింది. ఈటెల రాజేందర్ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చారు. కమిషన్ ముందు ఈటలకు అబద్ధాలు ఆడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది. ఈటల పట్ల గౌరవం ఉంది, కానీ ఆయన ప్రకటన చూసిన తర్వాత కొంత బాధేసింది. నేను స్వయంగా కమిషన్‌కు సబ్ కమిటీ రిపోర్ట్‌ను ఇవ్వాలని అనుకుంటున్నా. కమిషన్ వివాదంలోకి నన్ను ఎందుకు లాగాల్సి వచ్చిందో ఈటలే సమాధానం చెప్పాలి. తుమ్మల కూడా కాళేశ్వరం కోసం సబ్ కమిటీ రిపోర్ట్ పై సంతకం చేశారని ఇచ్చిన వాగ్మూలం బాధాకరం. కాళేశ్వరం అంశం కేబినెట్ ఉమ్మడి నిర్ణయమని చెప్పడం సరికాదు. హరీష్ రావు అబద్ధాల హరీష్ రావుగా మారిపోయారని' మంత్రి తుమ్మల అన్నారు. కాళేశ్వరం కేబినెట్ ముందుకు వచ్చినట్లు రుజువు చూపించాలని ఈటలను తుమ్మల డిమాండ్ చేశారు. కాగా, తుమ్మల గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండే వారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలోకి చేరి ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## రాహుల్ వర్సెస్ ఈసీ

### రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేసిన ఈసీ

### వెనక్కి తగ్గని రాహుల్.. ఈసీ ముందు రెండు డిమాండ్లు

**న్యూఢిల్లీ, జూన్ 7 :** మహారాష్ట్రలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందంటూ రాహుల్ గాంధీ (%=ఖుష్త్రబశ్రీ +ఖుఅస్త్రఱ%) శనివారం నాడు సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఆయన ఆరోపణలు నిరాధారమని ఎన్నికల కమిషన్ కొట్టిపారేసింది. ఈసీ స్పందించిన కొద్దిసేపటికే తిరిగి రాహుల్ స్పందించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన కీలక డేటాను బహిరంగం చేయాలని ఈసీని డిమాండ్ చేశారు. తీవ్రమైన అంశాలపై ఎగవేత ధోరణిలో ఈసీ స్పందించిందని, కమిషన్ తన విశ్వసనీయతను పునరుద్ధరించుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. "మీది రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ. సంతకం లేకుండా, మధ్యవర్తులతో ఎగవేత ధోరణిలో స్పందించడం సరైన పద్ధతి కాదు" అని రాహుల్ ట్వీట్‌లో పేర్కొన్నారు.




## తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

**హైదరాబాద్, జూన్ 7:**
గత కొన్ని నెలలుగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపు (ఆదివారం) తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుంది. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు.

ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. రేపు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై ఈరోజు రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. రేపు కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉంది. అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీ పడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

## కాళేశ్వరం కమిషన్ పేరిట నాటకాలాడుతున్నారు : కేటీఆర్

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ(శనివారం) తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీమంత్రి హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రెజెంటేషన్ అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తన విజ్ఞప్తి మేరకు హరీష్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం చేశామని తెలిపారు. నీళ్ల విషయంలో దశాబ్దాలుగా తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ దందాలు.. చందాలేనని షాకింగ్ కామెంట్స్ చేశారు మాజీ మంత్రి కేటీఆర్. ఎన్డీఎస్ఏ రిపోర్ట్ తప్పని.. బీజేపీ, కాంగ్రెస్ కార్యాలయాలు కట్టిన సంస్థ చెప్పిందని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. సుంకిశాల, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి ఎనిమిది మంది కార్మికులు చనిపోతే సీఎం రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు మాట్లాడరని నిలదీశారు.

## ఛత్తీస్గఢ్లో మరో భారీ ఎన్‌కౌంటర్

### ఇద్దరు మావోయిస్టు అగ్ర కమాండర్లు మృతి

**నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్**

**హిడ్మా కోసం వేట కొనసాగిస్తున్న బలగాలు**



తొవ్వ ప్రతినిధి జూన్ 07: :
ఛత్తీస్గఢ్ లోని దండకారణ్యం కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్ట్ పార్టీ కీలక నేతలు, వందల సంఖ్యలో దళ సభ్యులు ఉన్నారనే సమాచారంతో డీఆర్డీ, ఎసీ ఎఫ్, కోబ్రా దళాలు గత ఐదు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇవాళ ఉదయం వారికి మావోయి స్టులు ఎదురుపడగా ఇరు వర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. తాజా సమాచారం మేరకు ఈ ఎన్కౌం టర్ ఇప్పటివరకు ఇద్దరు మావోయిస్టు అగ్ర కమాండర్లు మృతి చెందారు. వారి వివరాలు తెలియరాలేదు. అదేవిధంగా ఘటనా స్థలంలో ఇద్దరి మృతదేహాలతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.ఇటీవలి ఎన్ కౌంటర్లలో మావోయిస్టు పార్టీ కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీనరసింహాచలం అలియాస్సుధాకర్, రాష్ట్రసభ్యుడు మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందిన సంగతి తెలిసిందే. కాగా బీజాపూర్ జిల్లాలో దాదాపు 80 కిలోమీటర్ల మేరకు నేషనల్ పార్క్ అటవీ ప్రాంతం విస్తరించి ఉండగా దీన్ని సురక్షిత ప్రాంతంగా భావించి మావోయిస్టులు ఇక్కడే స్థావరం ఏర్పాటు చేసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కర్రిగుట్టల నుంచి మొదలుకొని అబూజ్మడ్ పర్వతాలతో పాటు నేషనల్ పార్కులో బలగాలు అణువణువూ జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలోనే నేషనల్ పార్కు ప్రాంతంలో మోస్ట్ వాంటెడ్ అయిన మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా కూడా ఉన్నట్లు భద్రతా బలగాలు భావిస్తున్నాయి. అతడి లక్ష్యంగానే ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.



# ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి



**తొవ్వ,గార్ల జూన్ 07**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాల నిర్వహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోళ్లను రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి డిమాండ్ చేశారు.సిపిఐ మద్దివంచ గ్రామ శాఖా మహ సభను రాగం సత్యనారాయణ,గుగులోత్ భీమ్ల అధ్యక్షతన మద్దివంచ అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించారు.ఈ మహ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ప్రత్యక్షంగా పరీక్షంగా కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఏర్పాటు విషయంలో నిరుపేదలందరికీ ఇళ్లు వచ్చే విధంగా చూడాలని, గార్ల రాంపురం పాకాల ఎటు పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ దశాబ్దాల కాలంగా అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని విజయ సారథి అన్నారు.అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం సిపిఐ పార్టీ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు అండగా నిలబడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.మహా హభ అనంతరం సిపిఐ మండల కార్యదర్శి కమిటీ ఎన్నుకున్నారు.ఎన్నుకున్న వారిలో శాఖా కార్యదర్శి గా ధూపాటి జనార్ధన్, సహాయ కార్యదర్శి గా రాగం సత్యనారాయణ,గుగులోత్ భీమ్ల లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రాగం రమేష్ కట్టెభోయిన భిక్షమయ్య, ఇరుగు వెంకటేష్, పొన్నం వెంకటేశ్వర్లు,మేకపోతుల వెంకన్న,ఇలుటూరి వెంకన్న,పిచ్చయ్య,చిటాకుల రాములు,రాగం పుల్లయ్య,చౌకాల బిక్షం,భాసిపంగు శ్రీనివాస్,దాదేమియ్య తదితరులు పాల్గొన్నారు.

## గార్ల పెద్ద చెరువులో దురాక్రమణకు గురైన

# భూములను చెరువులోనే కలపాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్



**తొవ్వ,గార్ల జూన్ 07**
గార్ల పెద్ద చెరువు చెరువు శికాన్ని దురాక్రమణ చేసిన కబ్జాదారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువు ఆక్రమణకు గురైన భూములను చెరువులోనే కలపాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. గార్ల మండల పరిధిలోని న్యూ డెమోక్రసీ పార్టీ ఆఫీసులో సూత్రపు మనోహర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జడ సత్యనారాయణ ప్రసంగిస్తూ గార్ల చెరువు కింద 600వందల ఎకరాల భూమి రైతులు సేద్యం చేసుకుంటున్నారని 76 6 సర్వే నెంబర్లు 396ఎకరాల 29. మాత్రమే ఉంది ఇందులో కొంత భూమిని కబ్జాదారులు దురాక్రమణ చేశారని, ప్రస్తుత దీని వలన పంటలు సరిగ్గా పండని పరిస్థితి లేదనే వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నీరు లేక పంటలు ఎండిపోయి నష్టపోతున్నారని అన్నారు. కబ్జాకోరులు చెరువు లోతట్టులో బావులు తీసి బోర్లు వేసి కరెంటు స్తంభాలేసి అక్రమ పద్ధతిలో నీటిని వాడుకుంటున్నారని ఆ బావుల నుండి దాదాపు రెండు కిలోమీటర్ల వరకు పైప్ లైన్ వేసుకొని పదుల ఎకరాలు మెట్టపైర్లు వేసుకుంటున్నారని దీనివల్ల చెరువులో నీరు లేకుండా పోతుందని జడ సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులకు స్థానిక అధికారులకు దశాబ్దాలుగా భూ ఆక్రమణ గురించి విజ్ఞప్తి చేసిన భూమి చెరువులో కలపలేదని కబ్జాదారులు ప్రజలను రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఒక్కసారి చెరువు నిండితే పంటలు పండే గార్ల చెరువు రెండుసార్లు అలుగుపడిన పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని, చెరువు లోతట్టు ఎంత ప్రస్తుతం ఎంత ఉన్నది. ఎంత దురాక్రమన చేసుకున్నారు దురాక్రమణ చేస్తున్న భూమిని చెరువులో కలపాలని ఇప్పటికే తప్పుడు పత్రాలు సృష్టించి భూ కబ్జాదారులు పట్టాలు చేయించుకున్నారని పంటలు పండే పరిస్థితి లేదని,దురాక్రమనకు గురైన శిఖం భూమి హద్దులు నిర్ణయించి పెన్షన్ ఏర్పాటు చేయాలని లేని పక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జీ సక్రు, మాన్య, యాకయ్య, సైదులు, వెంకన్న, వీరన్న, సురేష్,పద్మ పాల్గొన్నారు.

## ఖానాపూర్, బుధరావుపేట, రాగం పేట గ్రామాల్లో పలు

# వివాహాలకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్, 07:**
ఖానాపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రి శ్రావణ్ కూతురు సారీ ఫంక్షన్ లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. అదేవిధంగా బుధరావుపేట గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే మౌలానా, బుధరావుపేట బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్ కే యాకూబ్ పాషా మండల ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రాగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్న బోయిన ఎల్లయ్య కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్ గౌడ్, చెన్నరావుపేట మాజీ ఎంపీపీ జక్క అశోక్ యాదవ్, మాజీ సర్పంచ్ భాష బోయిన ఐలయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ ఎంపిటిసి మర్రి కవితా రామస్వామి, పురుషుల పొదుపు సంఘంఅధ్యక్షులు దాసరి రమేష్, క్రాంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా నోముల స్వామి
- ప్రధాన కార్యదర్శిగా ముత్యాల శివకుమార్



**యాదాద్రి జిల్లా: రామన్నపేట :తోవ్వ ప్రతినిధి: జూన్ 07**
గ్రామ ప్రజలు, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సంఘం అధ్యక్షుడిగా నోముల స్వామి, ఉపాధ్యక్షుడిగా చిప్పలపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యాల శివ కుమార్, సహాయ కార్యదర్శిలుగా ముత్యాల సాయిలు, చిప్పలపల్లి అంజయ్య, నోముల ముల్లేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం బాబు జగ్జీవన్ యువజన సంఘం నూతన అధ్యక్షుడు నోముల స్వామి మీడియాతో మాట్లాడుతూ.. నీర్నెముల గ్రామ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ యువజన సంఘం కృషి ఎనలేనిదని అన్నారు. బాబు జగ్జీవన్ యువజన సంఘం అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజల, సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీర్నెముల గ్రామ ప్రజలు, బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం

## పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్ 07:**
నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణానికి చెందిన 21వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేటలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు, గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి కూడా ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ దాదాపు అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ వేముల సాంబయ్య గౌడ్, 21వ వార్డు వార్డు ఇంచార్జ్ కొంకిస అరుణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండి గిరి, కొంకిస కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# ధోతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్ 07:**
నర్సంపేట పట్టణానికి చెందిన 2వ వార్డు కమలాపురంలో నేడు లోడే రాజు-నాగమణి దంపతుల కుమారులు లోడే కౌశిక్-లోకేష్ గార్ల ధోతి కట్టించుట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, 2వ వార్డు ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, ఐ ఎన్ టి యు సి నర్సంపేట పట్టణ అధ్యక్షులు కంచు రవి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, జన్ను మురళీ, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, 3వ వార్డు అధ్యక్షులు కోరే సాంబయ్య, పూజారి సారంగం గౌడ్, వేల్పుల కృష్ణ, అల్లంశెట్టి సోమయ్య, గాదగోని వీర సోమయ్య, లోడే పెద్దరాజు, వింతల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కుంభంను సన్మానించిన మజీద్ కమిటీ అధ్యక్షుడు అఖిల్ పాషా

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జూన్ 7**
బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా నివాసానికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు మతసామరస్యంతో బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని తెలియజేస్తూ ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనకు అఖిల్ పాషా కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బత్తిని లింగయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్, చెరుకు శివయ్య గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి, జిల్లా మైనార్టీ నాయకుడు అబ్దుల్ రవుఫ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూలు వద్దు - గవర్నమెంట్ స్కూల్ ముద్దు

**తొవ్వ సంస్థాన్ నారాయణపురం, జూన్ 07:**
ప్రైవేట్ స్కూలు వద్దు గవర్నమెంట్ స్కూల్ ముద్దు అని మండలంలోని వాయిల్లపల్లి గ్రామంలో ఈరోజు బడిబాట కార్యక్రమం జరిగింది స్కూల్ హెడ్మాస్టర్ ఆశోక్ రెడ్డి అన్నారు శనివారం బడి బాట కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లకు స్వస్తి పలికి గవర్నమెంట్ స్కూళ్లలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు పిలుపుని చ్చారు.

అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భువనగిరి జనరల్ సెక్రెటరీ కోల మహేష్ గ్రామ నాయకులు బండ లింగస్వామి ఐతరాజు లక్ష్మణ్ గుండెపంగా స్వామి జింకల సాలయ్య మరియు మహిళలు ప్రభుత్వ పాఠశాల లో విద్య పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి పై ప్రత్యేకంగా వివరించారు. మన పాఠశాల మనకంటూ ఒక



ప్రత్యేకత ఉండాలంటూ ఒక ఆలోచనతో మొట్టమొదటిసారిగా ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న పిల్లలకు గురుకులాలకు ఇంట్రెస్ట్ ఉన్న వాళ్ళని ఎంపిక చేసుకొని గురుకుల కోచింగ్ ఇస్తూ వాటికి తగ్గ మెటీరియల్స్ అన్ని సమకూర్చుకొని పిల్లలకు ప్రత్యేక క్లాసులు నిర్వహించి 9 మంది పిల్లలకు 7 గురు సెలెక్ట్ అయ్యారన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు స్కీముల్లో స్కాములు

**ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాల సభలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

**పేదోడి సొంతింటి కలను నిజం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం !**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం!!**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 07**
గత బిఆర్ఎస్ పాలనలో నేతలు భూ కబ్జాలు, అందిన కాడికి దోచుకుని దాచుకోవడమే చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలలు నిజం చేయడంతో పాటు మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శనివారం మండలంలోని తారా సింగ్ భావి తండా, నెల్లికుదురు గ్రామాల్లో ఇందిరమ్మ నూతన గృహాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఎంపీడీవో బాలరాజు అధ్యక్షతన మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్ లో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ఆహోర్నిశలు శ్రమిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. టిఆర్ఎస్ ధరణి పోర్టల్ తెచ్చి రైతులను నానా ఇబ్బందులు పెట్టిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం భూ సమస్యలు లేని తెలంగాణ రాష్ట్రం చేయడం కోసం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింద న్నారు. నియోజకవర్గంలో 13 కోట్ల 50 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేశామన్నారు. నియోజకవర్గంలో కష్టించి పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఇందిరమ్మ గృహాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వడ్డీ లేని రుణాలు ఒక కోటి 76 లక్షల రూపాయలను 720 మహిళా సంఘాలకు అందించడం జరిగిందన్నారు. మండలంలో 563 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ప్రస్తుతం 295 మందికి మంజూరు పత్రాలు అందించామని త్వరలోనే మిగతా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా ప్రతి పథకాన్ని అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటే ప్రజలు ఉండాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల్లో ఘన విజయం సాధించే దిశగా కార్యకర్తలు నేతలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చందా నరేష్, గృహ నిర్మాణ శాఖ ఏఈ బొమ్మగాని అభినయ్ గౌడ్, ఏపీఎం వరదయ్య, స్థానిక పంచాయతీ కార్యదర్శి వేద రాజేష్, ఏఎంసీ డైరెక్టర్లు తూళ్ళ నరేందర్, కాలేరు మల్లేశం, జాగిరి యాక సాయిలు, గుగులోతు భాస్కర్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్లు బెల్లి నరసయ్య, మద్దెల సమ్మయ్య గౌడ్, తోపాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, జిల్లా నేత కాసం రంజిత్ రెడ్డి, మండల నాయకులు జల్లా వెంకటేష్, ఆకుతోట సతీష్, పులి వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్ పటేల్, వెన్నం క్రాంతి రెడ్డి, సొంటి రెడ్డి అశోక్ రెడ్డి, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు



## ఘనంగా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్ 07:**
నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ గారి జన్మదిన సందర్భంగా 21వ వార్డులో కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండి గిరి, కొంకిస కిరణ్ గౌడ్, 21వ వార్డు బాద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 7**
రామన్నపేట మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు త్యాగానికి ప్రతీకగా ఘనంగా జరుపుకునే బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్కే చాందు నివాసంలో తేనేటి విందు స్వీకరించి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీటీసీలు గొరిగే నరసింహ, ఎండి అమీర్ ,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,నాయకులు కోనూరు శ్రీనివాస్, వంగాల యాదయ్య, బొడ్డుపల్లి రాజు, ఎండి మోసబ్ ,ఎండి అంజాద్, సయ్యద్ రహన్, ఎండి ముజాహిద్ ఖాన్, ఎండి లతీఫ్, మథిన్ ,యాకూబ్, సోయల్ ,నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 7**
రామన్నపేట మండల కేంద్రంలో జేపీ ఫంక్షన్ హాల్ లో శనివారం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు బామ్మర్ది గాదె ప్రభాకర్ వివాహము జరగగా, అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు రామిని లక్ష్మణ్, లవణం రాము ,బొడ్డు అల్లయ్య ,గట్టు మల్లేశం ,గాదె యాదయ్య వంగాల యాదయ్య, బొడ్డు నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం

**పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్ 07:**
నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణానికి చెందిన 21వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేటలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు, గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి కూడా ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ దాదాపు అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ వేముల సాంబయ్య గౌడ్, 21వ వార్డు వార్డు ఇంచార్జ్ కొంకిస అరుణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండి గిరి, కొంకిస కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# పీఆర్సీని వెంటనే అమలుచేయాలి

**- ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయాలి**

**- మ్యానిఫెస్టో లోని హామీలను అమలు చేయాలి - టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి**



**చర్ల, జూన్ 07 :** శనివారం సాయంత్రం చర్ల లో రాంబాబు అధ్యక్షతన జరిగిన టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సమావేశంలో చావ రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2023 అసెంబ్లీ ఎన్నికల నాటికి బకాయి పడిన మూడు వాయిదాల డిఎ ను పదిహేను రోజుల్లో విడుదల చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినప్పటికీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా హామీని నిలుపుకోలేక పోయిందని విమర్శించారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని అన్ని యాజమాన్యాల ఉద్యోగులకు వర్తింపజేయాలని, పీఆర్సీ ఇప్పటికే 23 నెలలు ఆలస్యమైనందున వెంటనే నివేదిక తెప్పించుకుని అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యా శాఖలో పర్యవేక్షణ అధికారులు డిఈఓ, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరారు. వేసవి సెలవులు ముగిసేలోగా ఖాళీగా ఉన్న 700 హైస్కూలు ప్రధానోపాధ్యాయుల పోస్టులకు, ఇంకా స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలని రవి డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యదర్శి బి రాజు మాట్లాడుతూ బడిబాట ముగిసేవరకు ఉపాధ్యాయుల సర్దుబాటు ను వాయిదా వేయాలని, మెమో 1267 ను సవరించాలని డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి మురళీ మోహన్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, తరగతికొక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు నంది కృష్ణ, జిల్లా కార్యదర్శి సోడె విజయ్ కుమార్, గిరిజన సంక్షేమ విభాగం కన్వీనర్ తేజావత్ బాలు, మండల ప్రధాన కార్యదర్శి ఉయిక బాలకృష్ణ, శ్యామల,సావిత్రి, యం. యాదమరాజు, హిమగిరిబాబు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# హెూంమంత్రి అమితాషాని కలిసిన ఛత్తీస్గఢ్ సిఎం



**చర్ల, జూన్ 07 :** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలలో ఇప్పటివరకు సాధించిన విజయాలు, బస్తర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రి వివరణాత్మక సమాచారాన్ని అందించారు. రాష్ట్ర ప్రభుత్వ కొత్త వ్యూహం, కేంద్రం మద్దతుతో నక్సల్ నిర్మూలన ప్రచారం నిర్ణయాత్మక దశకు చేరుకుందని ముఖ్యమంత్రి అన్నారు. గత ఒకటిన్నర సంవత్సరాలలో నిర్వహించిన తీవ్ర ప్రచారాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. 1,428 మంది మావోయిస్టులు లొంగిపోయారని, ఇది గత ఐదేళ్లతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల అని ముఖ్యమంత్రి అన్నారు. 205 ఎన్కౌంటర్లలో 427 మంది మావోయిస్టులు మరణించారని ముఖ్యమంత్రి శ్రీ సాయి తెలియ జేశారు, వారిలో సంస్థ అగ్ర నాయకుడు జనరల్ సెక్రటరీ బసవ రాజు, కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ వంటి అపఖ్యాతి పాలైన మావోయిస్టులు ఉన్నారు. దీనితో పాటు, రాష్ట్రంలో 64 కొత్త ఫార్వర్డ్ సెక్యూరిటీ శిబిరాలను ఏర్పాటు చేశారు, ఇది భద్రతా నెట్వర్క్ను బలోపేతం చేసింది. ఈ భద్రతా శిబిరాల చుట్టూ ఉన్న గ్రామాలకు విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు మరియు పాఠశాలలు వంటి ప్రాథమిక సౌకర్యాలు ఇప్పుడు వేగంగా అందించబడుతున్నాయని ఆయన తెలియజేశారు. 'నియాద్ నెల్లనార్ పథకం' కింద గుర్తించబడిన 146 గ్రామాల్లో 18 రకాల కమ్యూనిటీ సేవలు మరియు 25 రకాల ప్రభుత్వ పథకాలు సమగ్ర పద్ధతిలో అమలు చేయబడుతున్నాయి, ఇది ప్రభుత్వ వ్యవస్థపై స్థానిక ప్రజలకు నమ్మకాన్ని పెంచింది.ముఖ్యమంత్రి సాయి సమర్పించిన ప్రగతి నివేదికను హెూం మంత్రి అమిత్ షా ప్రశంసించారు. ఛత్తీస్గఢ్ ప్రభుత్వ ప్రయత్నాల కారణంగా మావోయిస్టు కార్యకలాపాలపై నిర్ణయాత్మక నియంత్రణ సాధ్యమవుతోందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తూనే ఉంటుందని అన్నారు.

# ఆపరేషన్ కగార్ను నిలిపివేయాలి

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి : సిపిఎం పార్టీ డిమాండ్**




**చర్ల, జూన్ 07 :** చర్లలో శనివారం బివిస్ రామయ్య భవన్ నందు కారం నరేష్ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. భారతదేశంలోని ఏజెన్సీ ప్రాంతంలో విస్తారమైన ఖనిజ సంపద ,జల వనరులు, ప్రకృతి వనరులు ఉన్నాయని వాటన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడం కోసమే కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. అటవీ ప్రాంతంలోని ఆదివాసీ ప్రజలను వెళ్లగొట్టడానికి నిశ్చయించుకున్న కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను సాకుగా చూపి ఆపరేషన్ కగార్ పేరుతో నరమేధం సాగిస్తున్నారని పేర్కొన్నారు. వ్యక్తిగత హింస వాదానికి సిపిఎం పార్టీ వ్యతిరేకమని పేర్కొన్నారు. మావోయిస్టులు సైతం శాంతి చర్చలు జరిపేందుకు ఆయుధాలు సైతం విడిచిపెడతామని బహిరంగ ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్చలు జరపటం లేదని ప్రశ్నించారు . దేశ సరిహద్దుల్లో ఉన్న ఉగ్రవాద సంస్థలతోటి చర్చలు జరపటానికి సిద్ధపడుతున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో లోపల ఉన్న అంతర్గత సమస్యను పరిష్కారం చేయడం కోసం మావోయిస్టుల తోటి చర్చలుజరపాలని సిపియం డిమాండ్ చేసింది. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని పి హెచ్ లు, సబ్ సెంటర్ స్థాయిలో మందులు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిహెచ్సి ని పూర్తిస్థాయి వినియోగంలోకి తీసుకురావాలని అందుకు అవసరమైన డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించాలని సిపిఎం డిమాండ్ చేసింది. మండల కమిటీ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు పొడుపు గంటి సమ్మక్క,తాటి నాగమణి,బందెల చంటి, దొడ్డి హరినాథ వర్మ,పామారు బాలాజీ,నవీన్,వరలక్ష్మి, శ్యామల, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఏఐజీ హాస్పిటల్లో అగ్నిప్రమాదం..

**హైదరాబాద్, జూన్ 7:** నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్లో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు.

రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్ను క్లియర్ చేశారు.

# ఘనంగా బక్రీద్ పండగ



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 07**
మండలంలో వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని సోదర భావాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ప్రార్థన స్థలాల వద్ద పేద ముస్లింలకు పిత్ర రూపంలో దానం చేశారు. ఈ సందర్భంగా దేశంలో ఉగ్రవాదం అంతం చేయడం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని, దేశం కోసం ఎలాంటి త్యాగానికైనా వెనకాడమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు, మైనారిటీ మండల అధ్యక్షులు ఎండి రెహమాన్, గౌరవ అధ్యక్షులు జోహార్ పాషా, గౌరవ సభ్యులు అప్సర్ పాషా, బషీర్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అ్గర్ పాషా, అక్రమ్, అక్బర్, తదితరులున్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని కలిసిన డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నేత గంకిడి ఎల్లారెడ్డి

**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 07**



ఇటీవలే జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ని జిల్లా కేంద్రంలో శనివారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర నేత గంకిడి ఎల్లారెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోరేషన్ డీలర్లు కు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు అయ్యే విధంగా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. వచ్చే వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమార్తె గంకిడి కృత్తికా రెడ్డి ఉన్నారు.

## మహిళా ఎస్సై పై చేయి చేసుకున్న కాంగ్రెస్ నేత..

**ఖమ్మం:** ఖమ్మం జిల్లా కల్లూరులో శుక్రవారం రాత్రి షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. కల్లూరు చౌదరి హెూటల్ వద్ద అర్ధరాత్రి సమయంలో విధుల్లో ఉన్న ఎస్ఐ హరితపై కాంగ్రెస్ నేత రాము దాడికి పాల్పడ్డాడు. హెూటల్ సిబ్బందితో గొడవ పడుతున్న రాము, అతడి అనుచరులను వారించేందుకు లేడీ ఎస్సై వెళ్లారు. ఈ వాగ్వాదం సందర్భంగా ఎస్సై మాట వినకపోగా ఆమెపైన కూడా దాడికి పాల్పడ్డారు. విధుల్లో ఉన్న మహిళా పోలీసుపై ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత దాడికి తెగబడిన ఘటన సంచలనం రేపుతోంది. కల్లూరు పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన ఈ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. కల్లూరు ఎన్ఎస్పీ సెంటర్ వద్ద అర్ధరాత్రి సమయంలో కాంగ్రెస్ నేత రాము హెూటల్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఘర్షణ ముదరడంతో స్నేహితులకు కాల్ చేసి పిలిపించాడు. అందరూ కలిసి హెూటల్ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. దీంతో హెూటల్ యజమాని పోలీసులకు ఫోన్ చేశారు. సమాచారం అందిన వెంటనే లేడీ ఎస్సై హరిత ఘర్షణ జరుగుతున్న చోటుకి వెళ్లారు. గొడవ పడుతున్న కాంగ్రెస్ నేత, అతడి అనుచరులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఆమెతో పాటు చుట్టుపక్కల వారు కూడా నచ్చజెప్పారు. గొడవ ఆపేసి శాంతించాలని చెప్పారు. అయినా, రాము, అతడి అనుచరులు ఎవరి మాటలు వినిపించుకోలేదు. ఏకంగా ఎస్సై పైనే తిరిగి దాడి చేసి నెట్టివేశారు. మహిళ అని కూడా చూడకుండా ఎస్సై హరిత భుజంపై చేయి వేసి బలంగా తోసేశాడు. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విధుల్లో ఉన్న మహిళా ఎస్సై పై అనుచితంగా ప్రవర్తించిన తల్లాడ మండలానికి చెందిన రాము, అతడి స్నేహితులు ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కనీసం మర్యాద లేకుండా మహిళా ఎస్సై పైనే ఇలా దౌర్జన్యంగా చేయి చేసుకోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ ఘర్షణకు సంబంధించిన వీడియో నెట్టింట హల్చల్ చేస్తోంది.

## వికటించిన సిరప్.. చిన్నారి మృతి

**మెదక్, జూన్ 7:** జిల్లాలోని అల్లాదుర్గం మండల కేంద్రంలోని బుడగ జంగం కాలనీలో విషాదం చోటు చేసుకుంది. సిరప్ వికటించి ఐదుగురు చిన్నారులు ఆస్పత్రిపాలవ్వగా అందులో ఒక చిన్నారి మృతి చెందడం కలకలం రేపింది. బుడగజంగం కాలనీలో నివాసముంటున్న సాయమ్మ దంపతులకు ఐదుగురు సంతానం. కూలీనాలీ చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఐదుగురు చిన్నారులు అనారోగ్యానికి గురయ్యారు. జ్వరం, జలుబు సమస్యతో రేణుక, శ్రీను, ఐశ్వర్య, ప్రియ, గణేష్ అనే చిన్నారులు బాధపడుతున్నారు. దీంతో వారికి మందులు వేయాలని తల్లి భావించింది. వెంటనే అల్లాదుర్గం పీహెచ్సీ నుంచి నెల క్రితం తీసుకువచ్చిన సిరప్లను చిన్నారులకు తల్లి సాయమ్మ తాగించింది. దగ్గు మందు సేవించిన కొద్దిసేపటికే ఐదుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన తల్లిదండ్రులు.. వెంటనే చిన్నారులను జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఐదు మంది చిన్నారుల్లో మూడో సంతానమైన ప్రియ మృతి చెందింది.

# టాలీవుడ్ కష్టాలకు పరిష్కారం: ప్రత్యేక కమిటీ ఏర్పాటు




తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలకు సంబంధించి టాలీవుడ్ ఇటీవల తరచుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సమస్యలను పరిష్కారించడానికి 30 మంది సభ్యులతో కూడిన ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తాజాగా ప్రకటించింది. ఈ కమిటీలో నిర్మాతలతో పాటు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల రంగాల నుంచి సభ్యులున్నారు. ఈ కమిటీకి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ కన్వీనర్‌గా ఉండనున్నట్లు తెలిపారు. నిర్మాతల విభాగం తరపున దామోదర ప్రసాద్, దిల్ రాజు, ప్రసన్నకుమార్, సి.కల్యాణ్, రవికిషోర్, రవి శంకర్, నాగవంశీ, దానయ్య, స్వప్నదత్, సుప్రియ. సభ్యులు ఉండనున్నారు. గత నెల మే 30న విశాఖపట్నంలో జరిగిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. ఈ కమిటీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న సమస్యలపై చర్చించి త్వరలోనే పరిష్కార మార్గాలను చూపనున్నట్లు తెలుస్తుంది.



# రాజ్ థాకరేతో అనుబంధం అంటూ వార్తలు.. సోనాలి బింద్రే స్పందన ఇదే..!

బాలీవుడ్ నటి సోనాలి బింద్రే గురించి పరిచయం అవసరం లేదు. హిందీ, తమిళం, కన్నడ సినిమాలు చేసి ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది. పెళ్లి తర్వాత కొద్దికాలం సినిమాలకు దూరమైంది. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. అయితే, సోనాలి బింద్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (%వీచీూ%) అధినేత రాజ్ థాకరేకు సంబంధించిన ఓ పాత వీడియో ఇటీవల వైరల్ అయ్యింది. దాంతో వారిద్దరి మధ్య ఏదో ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. అయితే, దీనిపై సోనాలి బింద్రే స్పందించింది. సోషల్ మీడియాలో జరిగే ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. రాజ్ థాకరేకు సోనాలిపై ప్రేమ ఉండేదనే వార్తలను తోసిపుచ్చారు. 'రాజ్ థాకరే నాకు అప్పట్లో క్రష్ ఉండేదా? అన్న ప్రశ్నకు సోనాలి బింద్రే స్పందిస్తూ.. తనకైతే ఆ విషయం అనుమానమేనని చెప్పింది. వైరల్ అయిన వీడియో గురించి వివరించాలంటే.. ఆ సమయంలో తాను తన సోదరితో మాట్లాడున్నానని చెప్పింది. ఇలాంటి నిరాధారమైన వార్తలను ప్రచారం చేయడం వల్ల కుటుంబాలు, వ్యక్తిత్వాలు దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి విషయాలు ప్రస్తావించడం సరైన పద్ధతి కాదని.. సోనాలి బింద్రే తన కుటుంబం, రాజ్ థాకరే కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మా బావగారు క్రికెటర్ అని.. ఆయన, రాజ్ థాకరే కజిన్లు కలిసి క్రికెట్ ఆడేవారని.. మా సోదరి కుటుంబంతో వారికున్న పరిచయం అలా మొదలైందని తెలిపారు. తాను చదువుకున్న రామ్‌నారాయణ్ రుయా కాలేజీలో మా సోదరి అత్తగారు ఇంగ్లీష్ విభాగానికి హెడ్‌గా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబం, రాజ్ థాకరే కుటుంబం మధ్య అనుబంధం దశాబ్దాలనాటిదన్నారు. రాజ్ థాకరే సతీమణి షర్మిలా అమ్మగారు తన చిన్నమ్మ మంచి స్నేహితులని.. తాను పుట్టినప్పుడు ఆసుపత్రికి వచ్చి నన్ను చూసి వెళ్లారన్నారు. తాను మహారాష్ట్రకు సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే వచ్చేదాన్ని, కాబట్టి వారితో అలా పెద్ద పరిచయం లేదన్నారు. రాజకీయాలపై ఆసక్తి ఉందా? అని ప్రశ్నించగా.. లేదన్నారు. రాజకీయాల్లో ఉండాలంటే మొండి తనం కావాలని.. అది తనవద్ద లేదన్నారు. రాజకీయాల్లో తాను ఉండలేనన్నారు.

## పవన్ కల్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు : సునీల్ నారంగ్



తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సునీల్ నారంగ్ నియామకమయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ ఫిలిం చాంబర్‌లో శనివారం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఇందులోనే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మరోసారి అధ్యక్షుడిగా సునీల్ నారంగ్ ఎన్నికవగా.. ఉపాధ్యక్షులుగా రవీంద్ర గోపాల్, కే ఉదయ్ కుమార్‌రెడ్డి ఎన్నికయ్యారు. వీఎల్ కార్యదర్శిగా శ్రీధర్ , జాయింట్ సెక్రటరీగా జే చంద్ర శేఖర్ రావు ఎంపికయ్యారు. బీ సత్యన్నారాయణ గౌడ్?ను ట్రెజరర్ ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా 14 మంది నియామకమయ్యారు. ఈ సందర్భంగా సునీల్ నారంగ్ మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ సినిమాను ఆపే దమ్ము ఎవరికీ లేదన్నారు. పవన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ మెచ్చుకున్నారని.. ఫిల్మ్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో తాను లేనన్నారు. థియేటర్లలో బంద్ వార్త తాను విని ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. సినీ సమస్యలపై ఒక కమిటీ వేశామని, కమిటీ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఇండస్ట్రీలో ఆ నలుగురు అనేది ఇప్పుడు లేదని.. అది పదేళ్ల కిందటే ఉండేదని.. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో ఇప్పుడు చాలా మంది యాక్టివ్?గా ఉన్నారన్నారు. ఏడాదికి 50-60 సినిమాలు రావాలని కోరుకుంటామని.. 150 కోట్ల జనాభాలో మనకు గట్టిగా 30-40 మంది నటులు లేరన్నారు. ఉన్న నటులకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతామని ప్రశ్నించారు. నటుల రెమ్యునరేషన్ గురించి మాట్లాడే హక్కు మాకు లేదన్నారు. నటీనటులు ఎక్కువ సినిమాలు చేయాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఏ వ్యాపారమైనా డిమాండ్, సప్లయ్‌పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఫిల్మ్ చాంబర్ కార్యదర్శి శ్రీధర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము సింగిల్ స్క్రీన్లలో పర్సంటేజ్ విధానం కోసం 2016 నుంచి పోరాడుతున్నామన్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లను కాపాడుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని.. తాము మాత్రం థియేటర్లు బంద్ అని చెప్పలేదన్నారు. పవన్ కల్యాణ్ మూవీ కోసం థియేటర్స్ అన్ని ఖాళీగా ఉంచినట్లు చెప్పారు. జనవరి నుంచి ఇప్పటి వరకు కేవలం మూడు సినిమాలే హిట్ అయ్యాయని.. ఇలా ఉంటే తమ పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. హీరోలు రెండు సంవత్సరాలకో మూవీ చేస్తే సినిమా చేస్తుంటే థియేటర్స్ ఎలా నడుస్తాయన్న ఆయన.. హీరోలు ఎక్కువ సినిమాలు చేయాలన్నారు.

# ఇండస్ట్రీలో పని గంటల విధానంపై రానా దగ్గుబాటి ఆసక్తికర వ్యాఖ్యలు..





సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న మూవీ స్పిరిట్. ఈ మూవీలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణెను తీసుకోవాలని భావించారు. అయితే, పనివేళల విషయంలో విభేదాల కారణంగా ప్రాజెక్ట్ నుంచి దీపికా తప్పుకున్నట్లుగా వార్తలు వచ్చాయి. ఆ తర్వాత డైరెక్టర్ సందీప్, దీపికా పదుకొనే సోషల్ మీడియా పోస్టులు తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి స్పందించారు. ఇండస్ట్రీలో పని గంటలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్ ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశమని, ఇక్కడ నిర్దిష్ట ప్రమాణాలను చేరుకునేందుకు మరింత ఎక్కువ గంటలు పని చేయడంతో పాటు కృషి చేయాలని ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశమని మనం అర్థం చేసుకోవాలని.. మనం అభివృద్ధి చెందిన దేశం కాదన్నారు. తలసరి ఆదాయం పరంగా చూస్తే మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో బహుశా 186వ స్థానంలో ఉంటుందని గుర్తు చేశారు. తెలుగు ఇండస్ట్రీ పరిశ్రమ మద్రాసు నుంచి హైదరాబాద్‌కు తరలివచ్చిన వైనాన్ని గుర్తు చేస్తూ.. కొన్ని కుటుంబాలు, వందలాది మంది తమ సర్వస్వాన్ని వదులుకుని ఒక నగరం నుంచి మరో నగరానికి వచ్చి ఇక్కడ పరిశ్రమను స్థాపించారన్నారు. తనకు ఇది పనిలా కాకుండా ఒక జీవన విధానంలా అనిపిస్తుందని పేర్కొన్నారు. పనిగంటలు అనేవి ఒక పరిశ్రమ నుంచి మరో పరిశ్రమకు, అలాగే ప్రాజెక్టును బట్టి కూడా గణనీయంగా మారుతాయని రానా చెప్పారు. మహారాష్ట్రలో 12 గంటల షిఫ్ట్ ఉంటుంది, తెలుగులో 8 గంటల షిఫ్ట్ ఉంటుందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఉదయం 9 గంటలకు పని మొదలు పెడితే, తెలుగులో మేం ఉదయం 7 గంటలకే మొదలుపెడుతామని తెలిపారు. షూటింగ్ జరిగే ప్రదేశం, నగరం, సెట్‌లో చిత్రీకరిస్తున్నారా? లేదంటే స్టూడియోలోనా అనే అంశాలు కూడా పనిగంటలను ప్రభావితం చేస్తాయన్నారు. సెట్‌లో షూట్ చేయడానికి ఎక్కువ సన్నాహాలు అవసరం, అదే స్టూడియో అయితే సౌకర్యవం తంగా ఉంటుందని.. కాబట్టి ఇది ప్రాజెక్టును బట్టి మారుతుందని చెప్పారు. దీన్ని ఒక సాధారణ విషయంగా చూడకూడదన్నారు. నటీనటులను ఎక్కువ సమయం సెట్‌లో ఉండాలని బలవంతం చేస్తారా? అని ప్రశ్నించగా.. రానా స్పందిస్తూ.. ఎవరూ ఎవరినీ బలవంతం చేయడం లేదని.. ఇది ఒక ఉద్యోగం మాత్రమేనని.. మీరు ఈ షో చేయాల్సిందేనని ఎవరూ నిర్బంధించలేరన్నారు. ఇది పూర్తిగా వ్యక్తిగత ఎంపిక అని.. జీవితంలో దేనికి ప్రాధాన్యత ఇవ్వాలనే దానిపై ప్రతి ఒక్కరికీ వారి వారి అభిప్రాయాలు ఉంటాయన్నారు. కేవలం 4 గంటలు మాత్రమే షూట్ చేసే నటులు సైతం ఉన్నారని.. అది వారి పనివిధానమని చెప్పారు. దేశ జనాభాలో 70-80 శాతం మంది రోజుకు రూ.100 సంపాదించే పరిస్థితులున్నాయని, ఈ కోణంలో చూస్తే మనం ఇంకా ఎంతో దూరం ప్రయాణించాల్సి ఉందని రానా వ్యాఖ్యానించారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# ఉచిత సంక్షేమ పథకాలలతో ఉపయోగం లేదా .....!

## ప్రభుత్వ పథకాలపై ప్రజల విముఖం .......

**తొవ్వ ,ప్రత్యేక కథనం**

ఉచిత పథకాలు, సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది. నిధుల సేకరణ, సర్దుబాట్లతో ప్రభుత్వం సతమతం అవుతున్న విషయం సవినయంగా అర్థం అవుతుందని కానీ ఆ పథకాలతో నిజంగా ప్రజలకీ లాభం జరుగుతుందా జరిగితే మెజార్టీ ప్రజలు పథకాలను ఉపయోగిస్తున్నారా .కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏడాది లక్షల కోట్లా రూపాయలు బడ్జెట్ ప్రవేశ పెట్టి సింహభాగాన సంక్షేమానికి భారీ స్థాయిలో నిధులు మళ్లిస్తున్న ఆ నిధులను సామాన్యులకు అట్టడుగు వర్గాన వున్నా ప్రజలకు దక్కడం మాత్రం లేదు ఏదో అరకొర పథకాలను ఉపయోగిస్తున్నవాటితో పేదల ఆర్థిక సాధికారత సాధించడం సుసాధ్యంగా కనిపిస్తుంది ప్రభుత్వ సంక్షేమ పథకాలపై "తొవ్వ" దినపత్రికసామాన్యుల మనోగతాన్ని ఆవిష్కరించడానికి ప్రయతించినప్పుడు పలువురు ప్రముఖులు, పాఠకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఉచిత పథకాల అమలు చేయడం సామాన్య ప్రజలకు లబ్ధి వంద శాతం జరుగడం లేదని . ఉన్నత స్థాయిలో ఉన్న వారు ఉన్నతంగా ఎదుగుతున్నారు.రోజు కూలీలు రోజు రు. 1000 నుంచి 1500 సంపాదించుకుంటు అవి కేవలం తమ ఆర్థిక అవసరాలు తీరుస్తుందని కానీ ఉన్నతంగా ఎదగడానికి దోహదపడటం లేదని అభిప్రయం వ్యక్తమవుతుంది. ఇక మద్య తరగతి వారి పరిస్థితిని గమనిస్తే మరింత దయనీయంగా వుంది ప్రభుత్వ పథకాలు ఏర్పాటు చేసినప్పుడు అన్నివర్గాలఅభిప్రాయం తీసుకోవాలి కానీ అవేవి పట్టించుకోకుండనే అధికారమే లక్ష్యంగా నోటికి వచ్చిన వాగ్దానాలు చేస్తూ రాష్ట్ర ఆదాయ వ్యయ లెక్కలు లేకుండానే ఇస్తాను సారంగా హామీలు ఇస్తూ వాటి అమలుకు ఆపసోసోపాలు పడుతున్నారు ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల పేరుతో ఎన్నో వాగ్దానాలు చేసింది ఆసరా పెన్షన్లు 4000 పెంపు , రైతు రుణ మాఫీ , కౌలు రైతులకు రైతు బంధు , నిరుద్యోగులకు 2500 , ఇవేకాక అనేక హామీలు ఇచ్చారు కానీ అవేవి అమలు చేయడం లో ప్రభుత్వం పూర్తి లక్ష్యాన్ని సాధించలేదు కారణం ఖజానాపై ఆర్థిక భారం దీనితో ప్రజలకు ఇచ్చిన హామీలపై నాయకులను నిలదీస్తున్నారు , దీనితో పటు పేద మధ్యతరగతి ప్రజలు అసలు ప్రభుత్వ పథకాలే వద్దు , ప్రజలకు మౌలిక వసతుల కల్పన ముఖ్యంగా విద్య వైద్యం పై ఎక్కువ ఖర్చు చేయాలనే అభిప్రాయం చెబుతున్నారు , ఆర్టీసీ బస్సులు ఫ్రీ పెట్టి మహిళా ఆర్థిక సాధికారత అనడంకొంత మహిళా ఇబ్బంది పెట్టడమే తెలుస్తుంది ఇక ప్రజలు తమ అభిప్రాయాలను . ఉచితంగా రేషన్ బియ్యం ఇచ్చే విధంగా రైతులకు ఉచితంగా ఎరువులు, పంటలకు కావాల్సిన దుక్కి మందు, రసాయన ఎరువులు ఉచితంగా పంపిణీ చేయాలని సూచించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. అప్పుడు ఈ ఇతరత్రా ఉచితాలు, సంక్షేమ పథకాలు అవసరం లేదనేది స్పష్టం చేశారు.






**సిక్ల రాంమూర్తి. సింగారం**

ఉచితంగా విద్య అందించాలి. దాని వల్ల ఎంతో మంది విద్యార్థుల జీవితాలతో వెలుగు నింపొచ్చు. ఉచితంగా వైద్యం ఇవ్వాలనేది నా అభిప్రాయం. ఈ రెండు ఉచితాలు చాలు. మానవుడు గుండె మీద చేయి వేసుకుని హాయిగా జీవిస్తాడు. ఈ రెండు సమస్యలు అనేక మంది సామాన్యులను అప్పుల పాలు చేస్తున్నాయనేది వాస్తవం

**మల్లేష్. సింగారం**

ఉచితంగా ఎరువులు, పంటలకు కావాల్సిన రసాయనాలు, దుక్కి మందులు పంపీణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సంక్షేమాలు అంత అవసరం లేదనేది నా అభిప్రాయం. పంటలకు గిట్టుబాటు ధర చాలా అవస

వ్యవసాయం చేయని భూ యజమానులకు, రైతు కూలీలకు లాభం జరుగుతుంది. అసలు వ్యవసాయదారులకు పెట్టుబడి ఎళ్ళడం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. రైతు బంధు, ఋణ మాఫీలపై ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు చేయాలి. పరిమితులు విధించాలని సూచించారు.

తొవ్వ ,ప్రత్యేక కథనం

గుండోజు దేవేందర్ ,,సీనియర్ జర్నలిస్ట్

## తోఊరు లో ఘనంగా బక్రీద్ వేడుకలు

తొవ్వ ,తోఊరు ,జూన్ 07:



త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ (Bakrid) పర్వదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు . ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుతూ పెద్దలను గుర్తు చేసుకున్నారు . పండుగ సందర్భంగా తోఊర్ మండలం చుట్టూరా గ్రామాల్లో మసీదులు, ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు.ఈ సందర్భంగా మాత పెద్దలు బక్రీద్ పండుగ విశేషాలను తెలియజేశారు ముస్లింలు జరుపుకునే రెండు ప్రధానమైన పండుగలు మొట్టమొదటిది రంజాన్ కాగా రెండవది బక్రీద్. బక్రీదును "ఈద్ ఉల్ – అద్ హ " గా కూడా పిలుస్తారు. ఈ పండుగను త్యాగము మరియు విధేయతకు ప్రత్యేకగా ముస్లింలు భావిస్తారు .ఈ పండుగను ప్రవక్త ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం, దేవుడైన అల్లాహ్ పట్ల చూపించిన విధేయతను మరియు త్యాగాన్ని గుర్తుచేస్తుంది, అంతేగాక ఈ పండుగ దాతృత్వం యొక్క విలువలను తెలియపరుస్తుందన్నారు .

**ఖుర్బానీ:**

బక్రీదులో బకర్ అనగా జంతువు ,ఈద్ అనగా పండుగనే అర్థాలు దాగి ఉన్నాయి .జంతువును ఖుర్బానీ ( దానము) ఇచ్చే పండుగ కావున "ఈద్ ఉల్– జుహా "అని కూడా అంటారు. ఖుర్బానీ అనగా త్యాగము మరియు సమర్పణ అనే అర్థాలు ఉన్నాయి . దైవం కోసం త్యాగం చేయడం అనే భావం దీనిలో దాగి ఉన్నది. ప్రాణ త్యాగానికైనా వెనుకాడనిదే ఖుర్బానీ పరమార్థమని ముస్లింల విశ్వాసం అయితే ఖుర్బానీ అంటే రక్త మాంసాలను సమర్పించడం కాదు. హృదయంలో జనించే త్యాగము మరియు సమర్పణ అనే భావాల ప్రతిరూపం. ఖుర్బానీ లో మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగము పేద ప్రజలకు రెండవ భాగము బంధువులకు మూడవ భాగము తన కుటుంబం కోసం పూర్తి నిస్వార్థంతో సమభావముతో వినియోగించాలి. ఖుర్బానీ సమర్పించే జంతువులకు అవయవలోపము ఉండరాదు అవి పూర్తిగా ఆరోగ్యవంతమైనదై ఉండాలి. ఒంటె, మేక, గొర్రెను దైవ మార్గంలో సమర్పించ వచ్చును. ఐదేళ్ల వయస్సు పైబడిన ఒంటె, రెండేళ్లు పైబడిన ఎద్దు ,కనీసము ఏడాది వయసున్న మేక, గొర్రెలు ఖుర్బానీ కి అర్హతగా పేర్కొంటారు.కుర్బానీ చేసే వ్యక్తి వడ్డీతో కూడిన అప్పులు ఇవ్వడం తీసుకోవడం చేయరాదు స్తోమత కలిగిన ప్రతి ముస్లిం ఖుర్బానీ ని విధిగా ఆచరించాలన్నారు

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకున్న ముస్లిం సహోదరులు,

**తొవ్వ, నరసింహులపేట, జూన్ 07:**



మండలంలోని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు వివిధ పార్టీల నాయకులు, పోలీస్ బృందం ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ని ఈద్గా లో ముస్లిం సహోదరులు నూతన బట్టలు ధరించి దేవుని యందు భయభక్తులతో ప్రార్థన చేశారు. అనంతరం ఒకరికొకరు కౌగిలించుకొని ఆప్యాయత ప్రేమను పంచుకున్నారు. వివిధ పార్టీల నాయకులు కూడా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు కాగా పోలీస్ సిబ్బంది మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్. వివిధ సంఘాల నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం ముస్లిం సోదరులు సేమియా పాయసం తో మండల ప్రజలకు తేనేటి విందు అందించారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సేల్ అధ్యక్షులు ఎండి మహమూద్ ఖాన్, జాహూర్, అన్వర్, ఇషాహఖుద్దీన్,నయీామ్ పాషా, మజీద్ మౌలానా నయీమోద్దీన్, మున్వర్, ఖాసీం అలీ తో పాటు మండల ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## శ్రీ ముసలమ్మ ఆలయంలో బహిరంగ వేలం పాట

**కొత్తగూడ జూన్ 7 (తొవ్వ):మహబూబాబాద్**

జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో వెలిసిన ముసలమ్మ ఆలయంలో నిర్వహించే 2025–26 సంవత్సరమునకు షెడ్యూ ల్లో చూపిన ప్రకారముగా సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలము ఈ నెల 11 బుధవారం ఉదయం 11–00 గం.ల కు శ్రీ ముసలమ్మ జాతర గుంజేడు దేవస్థానం లో బహిరంగ వేలము నిర్వహించబడునని ఆలయ నిర్వహణ అధికారి జి.శేషగిరి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు,ఫోటోలు, పూజసామాను, తలనీలాలు, ధాన్యం పత్తి, కిరణం, శీతల పానీయాలు అమ్మే హక్కు లైసెన్సు కొరకు వేలములో పాల్గొనదలచిన వారు ఈ నెల 9న ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు దేవస్థానము వద్ద టెండర్ ఫారము కొరకు రూ.500 చెల్లించి రశీదు పొందాలని అన్నారు.ఈ నెల 11 (బుధవారం) ఉదయం 11–00 గం.ల నుండి మధ్యాహ్నము 12–00 గం.ల వరకు దేవస్థానము వద్ద సీలు వేసిన బాక్స్ ద్వారా షెడ్యూల్స్ స్వీకరించబడును అని అన్నారు.తదుపరి వచ్చిన షెడ్యూల్స్ స్వీకరించ బడవని తెలియజేశారు.

## జీహెచ్ఎంసీ పరిధిలో 23 వేల ఫేక్ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు





**తొవ్వ ,ఎల్బీనగర్ ప్రతినిధి జూన్ 07:**

నార్సింగ్ మున్సిపాలిటీల్లో నకిలీ సర్టిఫికెట్ల ముఠా బండారం బయట పెట్టిన పోలీసులు.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 22,906 ఫేక్ సర్టిఫికెట్లను రద్దు చేసిన జీహెచ్ఎంసీ.వీటిలో బర్త్ సర్టిఫికెట్లు 21,001, డెత్ సర్టిఫికెట్లు 1,906.మెహిదీపట్నంలో అత్యధికంగా 5,403 బర్త్ సర్టిఫికెట్లు ఉండగా, తర్వాత చార్మినార్ 3,256, బేగంపేట్ 2,123, సికింద్రాబాద్ 1,511, ఫలక్ నుమా సర్కిల్ పరిధిలో 1,383 ఫేక్ సర్టిఫికెట్లు ఉన్నట్టు గుర్తించిన అధికారులు.డెత్ సర్టిఫికెట్లు అత్యధికంగా బేగంపేట్ సర్కిల్ పరిధిలో 251 ఉండగా, తర్వాత మెహిదీపట్నం సర్కిల్లో 186 ఉన్నాయని గుర్తించిన అధికారులు.ఫేక్ సర్టిఫికెట్లు జారీచేయడానికి కారణమైన హెల్త్ అసిస్టెంట్లు, కంపూటర్ ఆపరేటర్లు, మెడికల్ ఆఫీసర్ల పై చర్యలు తీసుకున్న అధికారులు.

## నేషనల్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం బాలిక మృతి



**తొవ్వ ,కురవి .జూన్ 09:**

నేషనల్ హైవే లోని అంతర్భాగం అయినా కురవి నుంచి మహబూబాబాద్ రోడ్ లో లింగ్య తండా స్టేజ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం శనివారం సాయంత్రం జరిగింది స్థానికులు పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ నుండి మరిపెడ వెళ్ళు జాతీయ రహదారి (365 )పై టాటా ఏసీ ట్రాలీ ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయని కురవి మండల కేంద్రానికి చెందిన తొడుసు వెంకన్న–సరిత ల కుమార్తె నేహ శ్రీ (15) ఈ ప్రమాదంలో మరణించింది ఆటో డ్రైవర్ రాజు కు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలింహచారు ఇటీవల 10 వతరగతి ఫలితాల్లో నేహా శ్రీ 560 మార్కులు సాధించింది సోమవారం కాలేజీ కి వెళ్లాల్సి ఉండగా ఇంతలో ఈ ప్రమాదం జరిగి మృత్యువాత పడింది తల్లి దండ్రులు బంధువులు మృతదేహం వద్ద రోదనలు అక్కడ వున్నవారు చలించి పోయారు

## నేడు హైదరాబాద్ లో చేపమందు పంపిణీ

**తొవ్వ ఎల్బీ నగర్ ,జూన్ 07:**



మృగశిర కార్తెను పురస్కరించుకుని ఆస్తమా బాధితులకు చేప ప్రసాదం పంపిణీ కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్?లో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయినేడు (ఆదివారం) ఉదయం 9 గంటలకు చేప ప్రసాదం పంపిణీ ప్రారంభమై, 9 వ తేదీ (సోమవారం ) ఉదయం 9 గంటల వరకు కొనసాగనుంది. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ సారి 42 క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. పంపిణీ కోసం ఫిషరీస్ శాఖ లక్ష చేప పిల్లలను సిద్ధంగా ఉంచింది. చేప ప్రసాద కార్యక్రమాన్ని స్పీకర్ ప్రసాద్‌రావు ప్రారంభిస్తారని, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొంటున్నట్లుగా ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ సాయికుమార్ వివరించారు. బత్తిని కుటుంబసభ్యులైన బత్తిని గౌరీశంకర్ గౌడ్‌తో కలిసి ఏర్పాట్లను సాయికుమార్? శనివారం సాయంత్రం ఆయన పర్యవేక్షించారు. సాయికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం పర్యవేక్షణలో అన్ని వసతులను కల్పిస్తున్నట్లుగా వెల్లడించారు.ఖ

# మునుగోడు ప్రజల గోడు పట్టించుకోని అసమర్ధ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి -

## బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు డా నాగం వర్షిత్ రెడ్డి

**తొవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ ,జూన్ 07:**
మునుగోడు ప్రజల గోడు పట్టించుకోని అసమర్ధ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి – బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు డా%శ్రీశ్రీ% నాగం వర్షిత్ రెడ్డిఅన్నారు శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వీరాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన బిజెపి మండల కార్యవర్గ



సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సమర్ధవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అంతేకాకుండా వికసిత్ భారత్ లక్ష్యం సాకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని,అయోధ్య రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు,సర్జికల్ స్ట్రైక్,ఆపరేషన్ సిందూర్ తో పాటు 2014కు ముందు మన దేశంలో 36% ఉన్న పేదరికం గత 11 సంవత్సరాల మోదీ సుపరిపాలనలో 9 శాతానికి తగ్గిందని అదేవిధంగా డిజిటల్ చెల్లింపులలో ప్రపంచం మొత్తంలో మన దేశం వాటా 40 శాతానికి పెరిగిందని ఇలా ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం గౌరవ ప్రధానమంత్రి అభినందన లు తెలుపుతోందని అన్నారు. ఇదే మన తెలంగాణ రాష్ట్రం విషయానికి వచ్చినట్లయితే విభజన తర్వాత ధనిక రాష్ట్రంగా ఉన్న మన తెలంగాణ రాష్ట్రం గత బిఆర్ఎస్ పాలనలో ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఒకరికొకరు పోటీపడి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పాలనను అటకెక్కించారని ఆయన అన్నారు ఇక స్థానిక మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏమైనా ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకు వస్తారని అట్టి ఎన్నికలలో విచ్చలవిడిగా మద్యాన్ని పంపిణీ చేసి,డబ్బులను పంపిణీ చేసి గెలిచిన రాజగోపాల్ రెడ్డి ఇవాళ బెల్ట్ షాపులను బందు చేపించానని చెప్పుకోవడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న సంస్థాన్ నారాయణపురం మండలంలో కొన్ని దశాబ్దాలుగా సాగునీరు లేక ఈ ప్రాంత ఈ మండల రైతులు మరియు రైతు కూలీలు హైదరాబాద్ కు వలస వెళ్లి జీవనోపాధి గడుపుతున్నారని, అంతేకాకుండా నారాయణపురం మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం నాగం వారి గూడెం గుజ్జ గ్రామపంచాయతీ పరిధిలోని ఏపూర్ కు వెళ్లే రోడ్డు లింగ వారి గూడెం వెళ్లే రోడ్డు చల్మెడ గ్రామానికి వెళ్లే రోడ్డు మరియు కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లతో పాటు అనేక గ్రామాలకు లింకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో రేషన్ షాపు లేక మండలంలోని పలు గ్రామాల ప్రజలు గిరిజన ప్రాంతాల ప్రజలు పక్క గ్రామానికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే క్రమంలో మహిళలు మరియు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా స్థానిక మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి చీమకుట్టినట్టైనా లేదని ఆయన అన్నారు అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇండ్లను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే పేరు మార్చి అర్హులైన పేదలకు లబ్ధిదారులుగా గుర్తించకుండా ఆల్రెడీ ఇండ్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం సిగ్గుచేటని ఆయన అన్నారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారంటీని కూడా నెరవేర్చలేమని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటని ఆయన అన్నారు, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అసమర్ధ పాలనతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు విసిగి వేజారిపోయారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని దానికోసం ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని స్థానిక మండల బిజెపి నాయకులకు ఆయన దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మండల ఇన్చార్జి,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు జిల్లా నాయకులు భాస్కర నరసింహ గౌడ్ వంగరి రఘు,సూరపల్లి శివాజీ నందగిరి జగత్ కుమార్ జక్కర్తి బిక్షం ఆత్కూరి రాములు కొర్ర నరేందర్ నాయక్,బండమీది కిరణ్,చిలువేరు వెంకటేష్,సంపతి సుధాకర్ రెడ్డి,కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను,సుర్వి వెంకటేష్ గౌడ్,కార్యదర్శిలు జక్కర్తి నరసింహ,నర్రి లక్ష్మీనరసింహ,కోడూరి బీరయ్య,జర్పుల వినోద్ కుమార్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,కుకుడాల మహేందర్ రెడ్డి,సుర్వి లింగస్వామి గౌడ్,ఉప్మాగుల గిరిబాబు గౌడ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,గుండె మల్లేష్ యాదవ్,నెల్లికంటి శ్రీశైలం గంజి సునీల్,ముక్కెర్ల లింగస్వామి యాదవ్,పాలకూర్ల లింగస్వామి గౌడ్,అంతటి వెంకటేష్ గౌడ్,వంటల గణేష్ యాదవ్,సుర్వి సురేష్ గౌడ్ గోధుమ గడ్డ జంగారెడ్డి,గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి,గోధుమగడ్డ జంగారెడ్డి,గుండు జంగయ్య గౌడ్,సుర్వి నరేష్ గౌడ్,ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి,వంటల లింగస్వామి యాదవ్,సాయి గౌడ్,బిజెపి మండల పదాధికారులు శక్తి కేంద్రాల ప్రబారీలు మరియు ప్రముఖ్ లు,బూత్ అధ్యక్ష,కార్యదర్శులు,పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



# రెండు పిల్లర్లు కుంగితే ప్రాజెక్టు కూలినట్ట

## - కాళేశ్వరంపై దుష్ప్రచారం

### -నీటి లభ్యత లేనందునే మేడిగడ్డకు మార్పు.....

### -20.33 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చాం కమిషన్ ఎదుట హాజరై వివరాలిస్తాం

### -మేడిగడ్డకు మార్పు ..పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా హరీశ్ రావు

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 07బీ**
తమకు రాజకీయాలకంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని, కాళేశ్వరం బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగిపోతే ప్రాజెక్టు మొత్తం కుంగినట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశరావు అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కిలో మీటర్ల గ్రావిటీ కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు అని చెప్పారు.



అంతర్రాష్ట్ర సమస్యలు ఉన్నచోట ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును కాంగ్రెస్ డిజైన్ చేసిందని, ఏపీ, మహారాష్ట్ర, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నప్పటికీ ప్రాణహితకు వాళ్లు ఒప్పుకోలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన 45 రోజులకే కాళేశ్వరం ప్రాజెక్టుకు మహారాష్ట్ర అభ్యంతరం చెప్పకుండా చర్చలు జరిపామని, అన్ని అనుమతులతో నిర్మించామని వెల్లడించారు. మొత్తంగా ప్రాజెక్టు ద్వారా 20.33 లక్షల ఎకరాలకు నీరు అందించామని హరీశ్ రావు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరై అన్ని విషయాలు వివరిస్తామని స్పష్టం చేశారు.

**మేడిగడ్డ వద్దని ఎవరూ చెప్పలేదు..**

హరీశ్ రావు తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం, మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టవద్దని ఏ ఇంజినీరు చెప్పలేదని అక్కడ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో మేడిగడ్డకు మార్చామన్నారు. భూముల ధరలు పెరిగినందువల్లే కాళేశ్వరం నిర్మాణ వ్యయం పెరిగిందని చెప్పారు. కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజ టీఎంసీల నీటి నిల్వ ఉంటుందన్నారు. ఎస్సారెస్పీకి నీళ్లు ర్వాయర్ల నిర్మాణం జరిగిందన్నారు. ఒక్క మల్లన్న సాగర్లోనే 50 రానపుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు మేడిగడ్డలో నీళ్లుంటాయన్నారు. రూ. లక్ష కోట్ల అవినీతి ఎలా?..

కాళేశ్వరం ప్రాజెక్టు మీద కాంగ్రెస్ నేతలు నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం నీళ్లతో ఇప్పటివరకు నేరుగా 98,570 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంజినీర్లు ఇచ్చిన రిపోర్టు ప్రకారం 20 లక్షల ఎకరాలకు కాళేశ్వ రం ద్వారా నీళ్లు ఇచ్చినట్లు ఉందన్నారు. ప్రాజెక్టు కుప్పకూలిందని

**తెలంగాణ ప్రభుత్వం చేసింది.**

నీళ్లిచ్చిన కేసీఆర్పై అభాండాలా? : కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీ ఆర్ ప్రభుత్వం మీద అభాం డాలు వేస్తున్నాయని బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కమిషన్ పేరుతో కాంగ్రెస్ నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. మేడిగడ్డను నిర్మించిన సంస్థపనికిమాలినదే అయితే ఆ సంస్థతోనే కాంగ్రెస్ కార్యా లయాన్ని ఎందుకు కట్టించారని ప్రశ్నించారు. ఏపీ బనకచర్ల నిర్మిస్తుంటే దానిపై సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ కేంద్ర మంత్రులు నోరువిప్పడం లేదన్నారు.ఎన్డీఎస్ఏ చెప్పిందని దుష్ప్రచారం చేస్తున్నారని కానీ ఈ బ్యారేజీకి మరమ్మతులు చేయవచ్చని రిపోర్టులో స్పష్టంగా పేర్కొందని చెప్పారు. ప్రాజెక్టు డీపీఆర్ రూ. 80,190 కోట్లు అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఖర్చు రూ. 94,000 కోట్లు హరీశ్ రావు వెల్లడిం చారు. లక్ష కోట్లు కూడా ఖర్చు కానీ ప్రాజెక్టులో రూ. లక్ష కోట్లు అవినీతి ఎలా అవుతుందని రేవంత్ రెడ్డికి పిల్లనిచ్చిన మామ సూదిన పద్మారెడ్డి ప్రశ్నించారని గుర్తు చేశారు.